
# ప్రకృతి కొమ్మల్లో 'సాయి' పరవశం.. మధులిక కుంచెతో అద్భుత దృశ్యం!

**● కళాకారిణి సృజనకు పచ్చని చెట్టే ప్రాణం పోసింది..**

**కొమ్మల చాటున కొలువైన బాబా...**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 04:** నెల్లికుదురు (రాజులకొత్తపల్లి):కొన్ని చిత్రాలు కేవలం రంగులతో నిండుతాయి.. కానీ మరికొన్ని చిత్రాలు ప్రాణంతో మెరుస్తాయి. రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన చిలుముల మధులిక గీసిన తాజా చిత్రం రెండో కోవకు చెందుతుంది. తన ఊహల కుంచెను ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్లి, చెట్టు కొమ్మల మధ్యలో సాయిబాబా రూపాన్ని ఆవిష్కరించిన తీరు చూస్తుంటే.. "కళకు హద్దులు లేవు" అనిపిస్తోంది. ప్రకృతికీ –దైవానికీ వారధిలా.. సాధారణంగా చెట్టు కొమ్మలు చిందరవందరగా కనిపిస్తాయి. కానీ మధులిక కంటికి అందులో ఒక దైవిక రూపం కనిపించింది. ఆ కొమ్మల వంపులను, ఆకుల నీడలను వాడుకుంటూ ఆమె సృష్టించిన సాయిబాబా రూపం ఒక అద్భుతం. అది కేవలం ఒక చిత్రం కాదు; భక్తి, సృజనాత్మకత మరియు సహజత్వం కలిసిన ఒక అరుదైన కళాఖండం. చూసే కొద్దీ చూడాలనిపించే ఆ చిత్రం ఇప్పుడు అందరినీ మంత్రముగ్ధులను చేస్తోంది. చిలుముల రాంప్రసాద్‌సుజాత దంపతుల కుమార్తె అయిన మధులిక, తన చిన్నతనం నుంచే చిత్రకళను ప్రాణంగా ప్రేమిస్తోంది. ఆమె గీసిన ప్రతి రేఖలోనూ ఒక పరిణతి కనిపిస్తుంది. తాజాగా సాయిబాబా రూపాన్ని ఆమె ఆవిష్కరించిన విధానం చూస్తుంటే, ఆమెలోని ప్రతిభ కేవలం గ్రామానికో, మండలానికో పరిమితం కాదని స్పష్టమవుతోంది. జాతీయ స్థాయి ఖ్యాతి దిశగా.."మధులిక కేవలం బొమ్మలు గీయడం లేదు.. ప్రకృతిలో ప్రాణాన్ని ప్రతిష్ఠిస్తోంది"ఒక కళాకారిణికి ఉండాల్సిన అసలైన లక్షణం 'దృష్టి'. సామాన్యులకు కనిపించని అందాన్ని మధులిక చూడగలుగుతోంది. ఈ ప్రతిభ ఆమెను జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది"

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మునిసిపాలిటీ అభివృద్ధి సాధ్యం

**-తొర్రూరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 3:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్ అన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షతన ఆదివారం పట్టణంలోని 14వ వార్డులలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని, అర్హులకు సంక్షమ పథకాలు అందలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తొర్రూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు,తెల్ల రేషన్ కార్డులు అందించడం జరిగిందని, రెండో విడతలో లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామన్నారు. త్వరలో పేదలను ఎంపిక చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు కోట్లాది రూపాయలు మంజూరు చేసి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,డాక్టర్ పొనుగొటి సోమేశ్వరరావు,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి,నాయకులు గుండాల నరసయ్య, జలకం శ్రీనివాస్, నర్కూటి గజానంద్, దొంగలి రేవతి శంకర్,బిజ్జాల అనిల్, కుషాల్,ముద్దసాని సురేష్,వెలుగు మహేశ్వరి,గూడెల్లి రామచంద్రయ్య, అమల,మనోహర్,మహేష్ యాదవ్,రమేష్,కుమార్ యాదవ్, నడిగడ్డ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 3:** అమెరికాలో ప్రముఖ వైద్య నిపుణులు,కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందించేందుకు తొర్రూరుతో పాటు పలు ప్రాంతాలలో ఆసుపత్రులు నిర్మించాడని,విద్యా కోసం పాఠశాలలు ఏర్పాటు చేశాడని పలుచోట్ల దేవాలయాలు నిర్మించాడని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేదల గుండెల్లో నిలిచిన సేవా మూర్తి,పాలకుర్తి ప్రజల అభిమాన నేత రాజేందర్ రెడ్డి జన్మ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు,పేద ప్రజల సంక్షమం కోసం అనేక సేవా కార్యక్రమాలు అందించిన మహానీయుడు రాజేందర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,డాక్టర్ పొనుగొటి సోమేశ్వరరావు,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకట చారి,సర్పంచ్లు బానోత్ శీను,బంగారు రమేష్,నాయకులు జలకం శ్రీనివాస్, నర్కూటి గజానంద్,దొంగరి రేవతి శంకర్,బిజ్జాల అనిల్, కుషాల్,ముద్దసాని సురేష్,వెలుగు మహేశ్వరి,గూడెల్లి రామచంద్రయ్య,మనోహర్,అజ్మీర రమేష్,మహేష్ యాదవ్,హరిత,అనిత,రాణి,యశోద,శోభ, లక్ష్మ,రేణుక,నడిగడ్డ మధు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల గుర్తింపుపై ః గ్రహణంః

**● తెలంగాణలో అగమ్యగోచరంగా అక్రెడిటేషన్ ప్రక్రియ ● టివైజెఎఫ్ అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి4:** ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిస్టుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. తెలంగాణలో ప్రస్తుతం కొనసాగుతున్న అక్రెడిటేషన్ (గుర్తింపు కార్డుల) వ్యవస్థ జర్నలిస్టుల పాలిట శాపంగా మారిందని తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ జితేందర్ రావు తనుగుల ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక కార్డు సమస్య కాదని, జర్నలిస్టుల వృత్తిగత గౌరవం, ప్రజాస్వామ్య స్వేచ్ఛకు సంబంధించిన అంశమని ఆయన స్పష్టం చేశారు. **నిలిచిన రెన్యువల్స్.. పెరిగిన ఆందోళన:** రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, జిల్లా కేంద్రాల్లో పనిచేస్తున్న వారు కార్డుల జారీలో జరుగుతున్న జాప్యం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త దరఖాస్తులు స్వీకరించకపోవడం,పాత కార్డుల పునరుద్ధరణ (రెన్యువల్) నిలిచిపోవడంతో క్షేత్రస్థాయిలో సమాచార సేకరణకు ఆటంకాలు కలుగుతున్నాయని డాక్టర్ జితేందర్ రావు పేర్కొన్నారు. **ప్రధాన అభ్యంతరాలు ఇవే: పారదర్శకత శూన్యం:** వెరిఫికేషన్ ప్రక్రియ ఏ ప్రాతిపదికన జరుగుతుందో, దరఖాస్తులను ఎందుకు తిరస్కరిసున్నారో వివరించే నాథుడే కరువయ్యారు. **గ్రామీణ జర్నలిస్టులపై వివక్ష:** స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే గ్రామీణ, మండల స్థాయి జర్నలిస్టులను విస్మరించడం శోచనీయం. **డిజిటల్ మీడియాకు మొండిచేయి:** మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న డిజిటల్, వెబ్ జర్నలిజాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదు. **నిబంధనల కొరత:** సరైన మార్గదర్శకాలు లేకపోవడం వల్ల అర్హులైన జర్నలిస్టులు కూడా అనర్హులుగా మిగిలిపోతున్నారు. జర్నలిస్టులు ప్రత్యేక హక్కులు కోరడం లేదు కేవలం తమ బాధ్యతలకు తగిన గుర్తింపును మాత్రమే అడుగుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ వ్యవస్థను ప్రక్షళన చేయాలనీ డాక్టర్ జితేందర్ రావు తనుగుల ఉద్ఘాటించారు. **ఫెడరేషన్ డిమాండ్లు:** ప్రభుత్వం వెంటనే పారదర్శకమైన కొత్త అక్రెడిటేషన్ విధానాన్ని ప్రకటించాలి. దరఖాస్తుల పరిశీలనకు ఒక ఖచ్చితమైన కాలపరిమితిని విధించాలి. కమిటీల్లో జర్నలిస్టుల ప్రతినిధులకు చోటు కల్పించాలి. డిజిటల్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు తగిన గుర్తింపు ఇవ్వాలి. రాజకీయ



ప్రమేయం లేకుండా, కేవలం వృత్తి నైపుణ్యం ఆధారంగానే కార్డులు జారీ చేయాలి. ప్రభుత్వం తక్షణమే స్పందించి జర్నలిస్టుల నమ్మకాన్ని పునరుద్ధరించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు డిమాండ్ చేస్తున్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**● రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ● జిల్లెలగూడలో ఆధ్యాత్మిక శోభ ● భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి ః ఇరుముడిః**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి4:** ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల సమాజంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రం పరిధిలోని జిల్లెలగూడ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆదివారం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. స్వామివారి ఃఇరుముడిః కార్యక్ర మాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. శబరిమల యాత్రకు సిద్ధమవుతున్న మాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గురుస్వాముల పర్యవేక్షణలో ఇరుముడిని ధరించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న అనంతరం చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ..కఠినమైన దీక్ష నియమాలతో అయ్యప్ప స్వామిని కొలిచే భక్తులకు ఆ మణికంఠుని అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుంది అని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవడం ద్వారా ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాంతత



లభిస్తుంది అని అన్నారు. ఇరుముడి కట్టుకుని పవిత్ర శబరిమల యాత్రకు బయలుదేరుతున్న స్వాములకు యాత్ర సుఖప్రదంగా సాగాలని కోరుకుంటున్నాను ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు కవిత బాల్ రెడ్డి, శ్రీశైలం, హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, మురళి గౌడ్, సుభాష్ రెడ్డి, బాలప్ప, పోరెడ్డి మల్ రెడ్డి, సప్పిడి జంగారెడ్డి తదితరులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

# సంస్కృతిని కాపాడుకోవడం మన బాధ్యత

**● రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ● శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), జనవరి4:** తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత అని రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు మహిళల ఉత్సాహం మధ్య వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. మహిళలు తమ ప్రతిభతో వేసిన రంగురంగుల ముగ్గులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరుగున పడిపోతున్న మన పల్లె సంస్కృతిని, సంప్రదాయాలను భావి తరాలకు అందించడంలో ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. సంక్రాంతి అంటేనే మన పల్లెటూరి పండుగ అని ఆయన తెలిపారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ వారు ఇటువంటి వేదికను కల్పించడం అభినందనీయం అని



అన్నారు. రంగురంగుల ముగ్గులతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. మన ఆచార వ్యవహారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని ఆయన అన్నారు. **విజేతలకు బహుమతుల ప్రధానం:** పోటీల్లో పాల్గొన్న మహిళలకు ట్రస్ట్ నిర్వాహకులు వివిధ విభాగాల్లో బహుమతులు అందజేశారు. అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి చల్లా నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని పండుగ సంబరాల్లో పాలుపంచు



కున్నారు. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా చేసిన ఏర్పాట్లు అందరినీ అలరించాయి.

